Roll No. | | | | | | | |

Series SHC

Code No: 7

- Please check that this question paper contains 4 printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains 12 questions.
- Please write down the serial number of the question before attempting it.

TELUGU

తెలుగు

Time allowed : 3 hours *Maximum Marks : 100*
సమయము : 3 గంటలు *మొత్తం మార్కులు : 100*

ఎ విభాగం

1. (అ) క్రింది వానిలో ఒకదానికి గురులఘువులు గుర్తించి గణ విభజన చేసి పద్య లక్షణాలతో సమన్వయించండి : 1×5=5

(i) అంధ పరంపర న్వెడగవైయభవున్వి ని వానితోడి సం

(ii) సలిలములుర్వి యాకసము సర్వముజంతుమయంబుగావునన్

(ఆ) క్రింది ఏవేని రెండు అలంకారాలను సోదాహరణంగా వివరించండి : 2×5=10

(i) క్రమాలంకారం

(ii) ఉపమాలంకారం

(iii) అర్థాంతరన్యాసాలంకారం

2. క్రింది ఆంగ్ల గద్యాంశాన్ని తెలుగులోనికి అనువదించండి : 7

Music was practised not merely for its entertainment value or with a mercenary motive, but as a form of worship of God. It was indissolubly linked with *Bhakti-Yoga*, one of the ways of realising God. Saint Thyagaraja was the greatest and the most accomplished exponent of this kind of classical music associated with South India and popularly known as Carnatic music.

Although we do not judge Thyagaraja's greatness by his statistical output, it is really a wonder that he could produce some 24,000 *'kritis'*, of which only a thousand are now available to posterity. This great saint-singer has inspired thousands of musicians and

singers and will continue to do so for time without end. What Beethoven is to Western music and Shakespeare to English literature, Thyagaraja is to Carnatic music. Although Telugu was his mother tongue, music was the universal language through which he could communicate with the whole world.

బి విభాగం

3. క్రింది గద్యాంశం చదివి దిగువ నివ్వబడిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి : 5×2=10

'అభినవ దండి' బిరుదాంకితుడైన మూలఘటిక కేతన తిక్కనకు సమకాలికుడు. ఇతడు సంస్కృతమున దండియను మహాకవి రచించిన *దశకుమార చరిత్రమును* చంపూకావ్యముగా ఆంధ్రీకరించెను. ఇది శృంగార హాస్యరసములకాలవాలమై చక్కని సాహస కథలతో నొప్పుచున్నది. ఇదిగాక ఇతడు విజ్ఞానేశ్వరీయమను ధర్మశాస్త్రగ్రంథమును, *ఆంధ్రభాషాభూషణమను* వ్యాకరణగ్రంథమును రచించెను. ఇతడు *దశకుమారచరిత్రను* తిక్కనామాత్యున కంకితముగావించుటయే గాక కవిత చెప్పి యుభయకవిమిత్రుమెప్పించితినని సగర్వముగా చెప్పికొనెను.

ప్రశ్నలు :

(i) *దశకుమార చరిత్రను* సంస్కృతంలో ఎవరు రచించారు ?

(ii) కేతన రచించిన వ్యాకరణ గ్రంథమేది ?

(iii) ఉభయకవి మిత్రుడను బిరుదమెవరికి గలదు ?

(iv) కేతన ఇంటిపేరేమి ?

(v) *దశకుమార చరిత్రయందలి* ప్రధాన రసాలేవి ?

సి విభాగం

4. క్రింది వానిలో ఒకదానిని గూర్చి సుమారు 250 పదాల్లో వ్యాసం వ్రాయండి : 1×10=10

(i) గ్రామీణాభివృద్ధి

(ii) వాతావరణ కాలుష్యం - నివారణోపాయాలు

(iii) జాతీయ సమైక్యత

డి విభాగం

5. క్రింది వానిలో ఒకదానికి అర్థ సందర్భాల్ని వివరించండి : 1×4=4

(i) అందరూ ఉన్నాడనే అంటున్నారు గాదె

(ii) ప్రతి కవీ తనకు ముందున్నదానికంటె క్రొత్తదానికోసం అన్వేషిస్తూనే ఉంటాడు.

6. క్రింది వానిలో **రెండింటికి** జవాబివ్వండి : 2×5=10

(i) అమ్మమ్మ పాత్ర స్వభావాన్ని వివరించండి

(ii) భావకవిత్వం వెనుకపడటానికి కారణాలేవి ?

(iii) స్వాతంత్ర్యోద్యమ కాలం తరువాత అనువాద విధానం ఎట్లున్నదో వివరించండి.

7. క్రింది వానిలో **ఒక** ప్రశ్నకు విపులంగా జవాబివ్వండి : 1×8=8

(i) సింగన్న పాత్ర ప్రాముఖ్యత

(ii) "పడాలు" లో వచ్చిన క్రమపరిణామం

8. క్రింది వానిలో **ఒక** పద్యానికి ప్రతిపదార్థ తాత్పర్యాలను వ్రాయండి : 1×8=8

(i) చదువదియెంత గల్గిన రసజ్ఞతయించుక చాలకున్ననా
చదువు నిరర్థకంబుగుణ సంయుతు లెవ్వరు మెచ్చరెచ్చటం
బదనుగ మంచికూర నలపాకము చేసిననైన నందునిం
పొదవెడు నుప్పులేక రుచిపుట్టఁగ నేర్చు నటయ్య భాస్కరా !

(ii) పంకజపాణి శంఖపరిభావక కంధర తల్లియేలకో
సంకులు గట్టెనంచుఁగులశైల సుతాగ్రణి పాయఁద్రోచి, ర
త్నాంకితహారముంప, బరువానునొ బిడ్డకివేల కర్కశా
లంకృతులంచు హల్లక కలాపములుంచు నదీలలామయున్

9. క్రింది వానిలో **ఒకదానికి** అర్థ సందర్భాల్ని వివరించండి : 1×4=4

(i) సఖీతతి కట్టివయో ప్రియంబునన్

(ii) గతుకగ జూచుకుక్క తనకట్టడ మీఱక

10. క్రింది **ఒక** ప్రశ్నకు సమాధానం రాయండి : 1×8=8

(i) సుభాషితాలలో చెప్పబడిన నీతులను వివరించండి.

(ii) తోకచుక్కను గూర్చి కవికి భార్యకు జరిగిన సంభాషణను వివరించండి.

11. క్రింది వాటిలో **ఒక** ప్రశ్నకు సమాధానం రాయండి : 1×8=8

(i) 'పెద్దన నిజంగా కవిత్వంలో పెద్ద' — వివరించండి.

(ii) కందుకూరివారి సాహిత్యసేవ.

12. క్రింది వారిలో ఇరువురిని గూర్చి పరిచయం చేయండి : 2×4=8

(i) ధూర్జటి

(ii) తిరుపతి వేంకటకవులు

(iii) శ్రీ శ్రీ